పంపుతారు. సాయంత్రం కాగానే ఆకాశంపైకి వెళ్ళిపోతారు. ఆ వెంటనే మరో 70 వేల మంది దైవదూతలు దిగి, వారిలాగే చేస్తారు. ఇదేవిధంగా ఎల్లప్పుడూ దైవదూతలు వస్తూ ఉంటారు. చివరికి తీర్పు దినం నాడు ప్రవక్త (స) సమాధి పగిలి 70 వేల మంది దైవదూతలు ప్రవక్త (స)ను దైవసన్నిధిలోకి చేర్చుతారు. (దార్మీ)

=====

٩ - بَاب هِجْرَة النَّبِي صلى الله عَلَيْهِ وَسلم من مَكَّة إِلَى مدينة وَوَفَاتِهِ

## 9. ప్రవక్త (స) మక్కహ్ నుండి మదీనహ్ ప్రస్థానం, మరణం

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٥٩٥٦ - [ ١ ] ( صحيح ) (١٦٧٩/٣)

عَنِ الْبَرَاءِ قَالَ: أَوَّلُ مَنْ قَدِمَ عَلَيْنَا مِنْ أَصْحَابِ النَّبِيِّ صلى الله عليه وسلم مُصْعَبُ بْنُ عُمَيْرٍ وَابْنُ أُمِّ مَكْتُوْمٍ فَجَعَلَا يُقْرِآنِنَا الْقُرْآنَ ثُمَّ جَاءَ عَمَّارٌ وَبِلَالٌ وَسَعْدٌ ثُمَّ جَاءَ عُمَرُ بْنُ الْخَطَّابِ فِيْ عِشْرِيْنَ مِنْ أَصْحَابِ النَّبِيِّ صلى الله عليه وسلم ثُمَّ جَاءَ النَّبِيُّ صلى الله عليه وسلم. فَمَا رَأَيْتُ أَهْلَ الْمَدِيْنَةِ فَرِحُوْا بِشَيْءٍ فَرَحَهُمْ بِهِ حَتّى رَأَيْتُ الْوَلَائِدَ وَالصِّبْيَانَ يَقُوْلُوْنَ: هَذَا رَسُوْلُ الله صلى الله عليه وسلم قَدْ جَاءَ فَمَا جَاءَ حَتّى قَرَأْتُ: [سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى؛ ٨٧] فِيْ سُوَرٍ مِثْلِهَا مِنَ الْمُفَصَّلِ. رَوَاهُ الْبُخَارِيُّ.

5956. (1) [3/1679-దృఢం]

బరాఅ' (ర) కథనం: ప్రవక్త (స) వలస వెళ్ళటానికి ముందు ప్రవక్త (స) అనుచరుల్లో అందరికంటే ముందు మా వద్దకు అంటే మదీనహ్‌కు వచ్చింది, ము'స్'అబ్ బిన్ 'ఉమైర్ మరియు ఇబ్నె ఉమ్మె మక్‌తూమ్. వీరిద్దరూ మాకు ఖుర్‌ఆన్ బోధించటం ప్రారంభించారు. ఆ తరువాత 'అమ్మార్ బిన్ యాసిర్, బిలాల్ బిన్ రిబాహ్, స'అద్ బిన్ అబీ వఖ్ఖా'స్‌లు వచ్చారు. ఆ తరువాత ప్రవక్త(స) వచ్చారు. మదీనహ్ ప్రజలు ప్రవక్త (స) రాకపై సంతోషించినట్లు మరే విషయంపై సంతోషం వ్యక్తం చేయలేదు. చివరికి చిన్నచిన్న బా బాలికలు కూడా సంతోషంతో "ప్రవక్త (స) మా ఊరికి విచ్చేస్తున్నారు, అతను (స) రాకముందే మేము, "సబ్బిహి స్మరబ్బికల్ అ'అలా(87)" ఇంకా ఇటువంటి సూరాలు కంఠస్తం చేసుకున్నాము అని పాడేవారు. (బు'ఖారీ)

٥٩٥٧ - [ ٢ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٧٩/٣)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم جَلَسَ عَلَى الْمِنْبَرِ فَقَالَ: "إِنَّ عَبْدًا خَيَّرَهُ اللهُ بَيْنَ أَنْ يُؤْتِيَهُ مِنْ زَهْرَةِ الدُّنْيَا مَا شَاءَ وَبَيْنَ مَا عِنْدَهُ فَاخْتَارَ مَا عِنْدَهُ". فَبَكَى أَبُوْ بَكْرٍ قَالَ: فَدَيْنَاكَ بِآبَائِنَا وَأُمَّهَاتِنَا فَعَجِبْنَا لَهُ. فَقَالَ النَّاسُ: أُنْظُرُوْا إِلَى هَذَا الشَّيْخِ يُخْبِرُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَنْ عَبْدٍ خَيَّرَهُ اللهُ بَيْنَ أَنْ يُؤْتِيَهُ مِنْ زَهْرَةِ الدُّنْيَا وَبَيْنَ مَا عِنْدَهُ وَهُوَ يَقُوْلُ: فَدَيْنَاكَ بِآبَائِنَا وَأُمَّهَاتِنَا فَكَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم هُوَ الْمُخَيَّرَ وَكَانَ أَبُوْ بَكْرٍ هُوَ أَعْلَمَنَا. مُتَّفَقٌ عَلَيْهِ.

5957. (2) [3/1679-ఏకీభవితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) మరణ దినాల్లోని ఒకరోజు మెంబరు పై ఎక్కి, అల్లాహ్ (త) ఒక దాసునికి రెండు విషయాల్లో ఏదైనా ఒకటి కోరుకునే అనుమతి ఇచ్చాడు, అంటే అతడు ఈ ప్రాపంచిక భోగ విలాసాలు లేదా తన వద్ద ఉన్న శుభాలను రెంటిలో ఒకటి కోరుకోవాలి. కాని ఆ దాసుడు అల్లాహ్(త) వద్ద ఉన్నదాన్ని కోరుకున్నాడు. అబూ బకర్ (ర) అది విని ఏడ్వసాగారు. ఇంకా, "ఓ ప్రవక్తా! మేము మీపై త్యాగం కాను, మా తల్లి దండ్రులు తమపై త్యాగం కాను," అని అన్నారు. మాకు అబూ బకర్ (ర)పై చాలా ఆశ్చర్యం వేసింది. మరికొందరు ఈ ముసలివాడ్ని చూడండి, ప్రవక్త (స) ఒక వ్యక్తిని గురించి చెబుతున్నారు. అల్లాహ్(త) అతనికి రెండు విషయాల్లో ఒకటి ఎంచుకునే అనుమతి ఇచ్చాడు. అంటే ప్రాపంచిక భోగభాగ్యాలు లేదా అల్లాహ్(త) వద్ద ఉన్న అనుగ్రహాలు. ఈ ముసలి వ్యక్తి, 'ఓ ప్రవక్తా! మేము మీపై త్యాగం కాను, మా తల్లిదండ్రులు మీపై త్యాగం కాను,' అని అంటున్నాడు అని అన్నారు. ఆ తరువాత, "రెంటిలో ఒకటి కోరుకోమని అనుమతించబడిన వ్యక్తి ప్రవక్త (స) అని, అబూ బకర్ (ర) మాలో అందరికంటే బుద్ధీ జ్ఞానాలు కలవారని తెలిసింది. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩٥٨ - [ ٣ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٧٩/٣)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: صَلّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَلَى قَتْلَى أُحُدٍ بَعْدَ ثَمَانِي سِنِيْنَ كَالْمُوَدِّعِ لِلْأَحْيَاءِ وَالْأَمْوَاتِ ثُمَّ طَلَعَ الْمنبرَ فَقَالَ: "إِنِّي بَيْنَ أَيْدِيكُمْ فَرَطٌ وَأَنَا عَلَيْكُمْ شَهِيْدٌ وَإِنَّ مَوْعِدَكُمُ الْحَوْضُ وَإِنِّيْ لَأَنْظُرُ إِلَيْهِ مِنْ مَقَامِيْ هَذَا وَإِنِّيْ قَدْ أُعْطِيْتُ مَفَاتِيحَ خَزَائِنِ الْأَرْضِ وَإِنِّيْ لَسْتُ أَخْشَى

عَلَيْكُمْ أَنْ تُشْرِكُوْا بَعْدِيْ وَلَكِنِّيْ أَخْشَى عَلَيْكُمُ الدُّنْيَا أَنْ تَنَافَسُوْهَا فِيْهَا". وَزَادَ بَعْضُهُمْ:"فَتَقْتَتِلُوْا فَتَهْلِكُوْا كَمَا هَلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ". مُتَّفَقٌ عَلَيْهِ.

5958. (3) [3/1679-ఏకీభవితం]

'ఉఖ్బ బిన్ 'ఆమిర్ (ర) కథనం: ప్రవక్త (స) ఉ'హుద్ యుద్ధంలో వీర మరణం పొందినవారి జనా'జహ్ నమాజు 8 సంవత్సరాల తరువాత చదివారు. అంటే ప్రవక్త (స) మృతులను, సజీవులను వీడ్కోలు పలుకుతున్నారు. ఆ తరువాత ప్రవక్త (స) మెంబరుపై నిలబడ్డారు. ఇంకా నేను మీ ముందు మీకంటే ముందుగా వెళ్ళనున్నాను. నేను మీకు సాక్షిని, మీతో చేసిన వాగ్దానం పూర్తయ్యే చోటు కౌస'ర్ సరస్సు, నేను ఇక్కడినుండి కౌస'రు సరస్సును చూస్తున్నాను ఇంకా నాకు భూమిలోని గుప్తనిధుల తాళాలు ఇవ్వబడ్డాయి, ఇంకా నా తరువాత మీరందరూ అవిశ్వాసానికి గురవుతారనే భయం నాకు లేదు, అయితే ప్రాపంచిక వ్యవహారాల పట్ల శ్రద్ధాసక్తులు మీలో అధికం అవుతాయని నేను భయపడు తున్నాను," అని అన్నారు. కొంతమంది ఉల్లేఖనకర్తలు "ప్రాపంచిక వ్యవహారాల్లో మీరు అత్యధికంగా శ్రద్ధచూపు తారు. ఫలితంగా మీరు పరస్పరం చంపుకుంటారు, ఇంకా మీరు పూర్వీకులు నాశనం అయినట్లు మీరు కూడా నాశనం అవుతారు," అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩٥٩ - [ ٤ ] ( صحيح ) (١٦٨٠/٣)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: إِنَّ مِنْ نِعَمِ اللهِ عَلَيَّ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم تُوُفِّيَ فِيْ بَيْتِيْ. وَفِيْ يَوْمِيْ وَبَيْنَ سَحْرِيْ وَنَحْرِيْ. وَأَنَّ اللهَ جَمَعَ بَيْنَ رِيْقِيْ وَرِيْقِهِ عِنْدَ مَوْتِهِ دَخَلَ عَلَيَّ عَبْدُ الرَّحْمنِ بْنُ أَبِيْ بَكْرٍ. وَبِيَدِهِ سِوَاكٌ وَأَنَا مُسْنِدَةٌ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَرَأَيْتُهُ يَنْظُرُ إِلَيْهِ وَعَرَفْتُ أَنَّهُ يُحِبُّ السِّوَاكَ. فَقُلْتُ: آخُذُهُ لَكَ؟ فَأَشَارَ بِرَأْسِهِ أَنْ نَعَمْ فَتَنَاوَلْتُهُ فَاشْتَدَّ عَلَيْهِ وَقُلْتُ: أُلَيِّنُهُ لَكَ؟ فَأَشَارَ بِرَأْسِهِ أَنْ نَعَمْ فَلَيَّنْتُهُ فَأَمَرَّهُ وَبَيْنَ يَدَيْهِ رَكْوَةٌ فِيْهَا مَاءٌ فَجَعَلَ يُدْخِلُ يَدَيْهِ فِي الْمَاءِ فَيَمْسَحُ بِهِمَا وَجْهَهُ وَيَقُوْلُ: "لَا إِلَهَ إِلَّا اللهُ إِنَّ لِلْمَوْتِ سَكَرَاتٍ". ثُمَّ نَصَبَ يَدَيْهِ فَجَعَلَ يَقُوْلُ: "فِي الرَّفِيْقِ الْأَعْلَى". حَتّى قُبِضَ وَمَالَتْ يَدُهُ. رَوَاهُ الْبُخَارِيُّ.

5959. (4) [3/1680-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: నాపై అల్లాహ్(త) అనుగ్రహాల్లో గొప్ప అనుగ్రహం ఏమిటంటే, ప్రవక్త (స) నా ఇంటిలో, నా వంతు నాడు, నా గుండెలపై మరణించారు. అల్లాహ్(త) ప్రవక్త (స) మరణించి నపుడు మా ఇద్దరి ఉమ్మిని ఒకచోట కలిపాడు. అదెలా అంటే 'అబ్దుర్ర'హ్మాన్ బిన్ అబూ బకర్ (ర) నా వద్దకు వచ్చారు. అతని చేతిలో మిస్వాక్ ఉంది. ఇటు ప్రవక్త (స) నా గుండెకు ఆనుకొని కూర్చొని ఉన్నారు. ప్రవక్త (స) మిస్వాక్‌ను చూడటం నేను చూసాను. ఎందుకంటే మిస్వాక్‌ను ఎంతో ఇష్టపడేవారు. అందువల్ల నేను "'అబ్దుర్ర 'హ్మాన్ నుండి మిస్వాక్ తీసుకోనా?" అని అడిగాను. ప్రవక్త (స) తలతో సైగచేసి తీసుకోమని అన్నారు. నేను 'అబ్దు ర్ర'హ్మాన్ నుండి మిస్వాక్ తీసుకొని ప్రవక్త (స)కు ఇచ్చాను.

ప్రవక్త (స) మిస్వాక్ చేయాలని ప్రయత్నించారు. కాని కష్టం అనిపించింది. అప్పుడు నేను దాన్ని మెత్తగా చేసి ఇవ్వనా అన్నాను. ప్రవక్త (స) తలతో సైగ చేసి సరేనన్నారు. నేను మిస్వాక్‌ను పల్లతో నమిలి ఇచ్చాను, ప్రవక్త (స) దానితో పళ్ళపై రుద్దుకున్నారు. ప్రవక్త (స) ముందు నీటితో ఒక గిన్నె ఉంచబడి ఉంది. ప్రవక్త (స) తన రెండు చేతులు అందులో ముంచి తన ముఖంపై పులుముకుంటూ, "లా ఇలాహ ఇల్లల్లాహ్" మరణ సమయం కష్టంగా ఉంది. ఆ తరువాత ప్రవక్త (స) తన చేయి ఎత్తి, "ఓ అల్లాహ్(త) నన్ను ఆప్త మిత్రత్వంలో చేర్చు," అని అనసాగారు. చివరికి ఆత్మ శరీరాన్ని విడిచివెళ్ళిపోయింది. ప్రవక్త (స) చేతులు క్రింద పడ్డాయి. (బు'ఖారీ)

٥٩٦٠ - [ ٥ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٨٠/٣)

وَعَنْهَا قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَامِنْ نَبِيٍّ يَمْرَضُ إِلَّا خُيِّرَ بَيْنَ الدُّنْيَا وَالْآخِرَةِ". وَكَانَ فِي شَكْوَاهُ الَّذِيْ قُبِضَ أَخَذَتْهُ بُحَةٌ شَدِيْدَةٌ فَسَمِعْتُهُ يَقُوْلُ: مَعَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ مِنَ الصِّدِّيْقِيْنَ وَالنَّبِيِّيْنَ وَالشُّهَدَاءِ وَالصَّالِحِيْنَ. فَعَلِمْتُ أَنَّهُ خُيِّرَ. مُتَّفَقٌ عَلَيْهِ.

5960. (5) [3/1680-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించగా నేను విన్నాను, "ప్రవక్తల్లో ఎవరైనా మరణించి నపుడు, అతనికి ప్రాపంచిక సుఖాలు, లేదా పరలోక అనుగ్రహాలు ఎన్నుకునే అవకాశం ఇవ్వబడు తుంది. అంటే అతడు ప్రాపంచిక జీవితాన్ని కోరు కోవాలి, లేదా పరలోక ప్రయాణం స్వీకరించాలి, ప్రవక్త (స)కు మరణ సమయంలో గొంతు బాధ ఉండేది. అప్పుడు ఇలా

అంటూ ఉండటం నేను విన్నాను, "ఓ అల్లాహ్‌! నన్ను నువ్వు అనుగ్రహించిన వారిలో చేర్చు." అంటే వారు ప్రవక్తలు, సత్యవంతులు, అమర వీరులు, పుణ్యాత్ములు. అప్పుడు నేను ప్రవక్త (స)కు ప్రాపంచిక జీవితం లేదా పరలోకం ఎన్నుకునే అవకాశం ఇవ్వబడిందని అనుకున్నాను. (బు'ఖారీ, ముస్లిమ్‌)

٥٩٦١ - [ ٦ ] ( صحيح ) (١٦٨٠/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: لَمَّا ثَقُلَ النَّبِيُّ صلى الله عليه وسلم جَعَلَ يَتَغَشَّاهُ الْكَرْبُ. فَقَالَتْ فَاطِمَةُ: وَاكَرْبَ أَبَاهُ فَقَالَ لَهَا: "لَيْسَ عَلَى أَبِيْكِ كَرْبٌ بَعْدَ الْيَوْمِ". فَلَمَّا مَاتَ قَالَتْ: يَا أَبَتَاهُ أَجَابَ رَبًّا دَعَاهُ يَا أَبَتَاهُ مَنْ جَنَّةُ الْفِرْدُوْسِ مَأْوَاهُ يَا أَبَتَاهُ إِلى جِبْرَيْلَ نَنْعَاهُ. فَلَمَّا دُفِنَ قَالَتْ فَاطِمَةُ: يَا أَنَسُ أَطَابَتْ أَنْفُسُكُمْ أَنْ تَحْثُوا عَلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم التُّرَابَ؟ رَوَاهُ الْبُخَارِيُّ.

5961. (6) [3/1680-దృఢం]

అనస్‌ (ర) కథనం: ప్రవక్త (స) తీవ్ర అనారోగ్యానికి గుర య్యారు. ప్రవక్త (స)కు వ్యాధి తీవ్రత వల్ల మత్తు ఆవరించ సాగింది. ఫాతిమహ్‌ (ర) బాధాకరమైన స్వరంతో నాన్నగారికి ఎంత కష్టం వచ్చింది అని పలికింది. ప్రవక్త (స) ఫాతి మహ్‌తో, 'ఈ రోజు తర్వాత నీ తండ్రిపై ఎటువంటి ఆపదా రాదు,' అని అన్నారు. ప్రవక్త (స) మరణించిన తర్వాత ఫాతిమహ్‌ (ర), 'నాన్నగారూ! మీరు అల్లాహ్‌(త) ఆహ్వానాన్ని స్వీకరించారు, తమ ప్రభువు వద్దకు వెళ్ళి పోయారు. ఓ నాన్నగారూ! జన్నతుల్‌ ఫిర్‌దౌస్‌ మీ నివాసం, ఓ నాన్నగారూ! మేము జిబ్రీల్‌కు మీ మరణవార్త తెలియ పరుస్తాము,' అని పలికారు. ప్రవక్త (స)ను ఖననం చేసిన తర్వాత ఫాతిమహ్‌ (ర) అనస్‌తో, 'ఓ అనస్‌! ప్రవక్త (స)పై మట్టి వేయడానికి నీ మనసెలా ఒప్పింది,' అని బాధ వ్యక్తం చేసారు. (బు'ఖారీ)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٥٩٦٢ - [ ٧ ] ( صحيح ) (١٦٨١/٣)

عَنْ أَنَسٍ قَالَ: لَمَّا قَدِمَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم اَلْمَدِيْنَةَ لَعِبَتِ الْحَبَشَةُ بِحِرَابِهِمْ فَرَحًا لِقُدُوْمِهِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

وَفِيْ رِوَايَةِ الدَّارِمِيِّ (صحيح) قَالَ: مَا رَأَيْتُ يَوْمًا قَطُّ كَانَ أَحْسَنَ وَلَا أَضْوَأَ مِنْ يَوْمٍ دَخَلَ عَلَيْنَا فِيْهِ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَمَا رَأَيْتُ يَوْمًا كَانَ أَقْبَحَ وَأَظْلَمَ مِنْ يَوْمٍ مَاتَ فِيْهِ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم.

وَفِيْ رِوَايَةِ التِّرْمِذِيِّ قَالَ: لَمَّا كَانَ الْيَوْمُ الَّذِيْ دَخَلَ فِيْهِ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم اَلْمَدِيْنَةَ أَضَاءَ مِنْهَا كُلُّ شَيْءٍ فَلَمَّا كَانَ الْيَوْمُ الَّذِيْ مَاتَ فِيْهِ أَظْلَمَ مِنْهَا كُلُّ شَيْءٍ وَمَا نَفَضْنَا أَيْدِيَنَا عَنِ التُّرَابِ وَإِنَّا لَفِيْ دَفْنِهِ حَتَّى أَنْكَرْنَا قُلُوْبَنَا.

5962. (7) [3/1681-దృఢం]

అనస్‌ (ర) కథనం: ప్రవక్త (స) మదీనహ్‌ వచ్చి నపుడు ప్రవక్త (స) రాకపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నీగ్రోలు బల్లాలతో గారడిచేసి చూపెట్టారు. (అబూ దావూద్‌)

దార్మీ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "అనస్‌ (ర) కథనం: ప్రవక్త (స) మా మధ్య మదీనహ్‌ వచ్చినప్పటి రోజు కంటే సంతోష కరమైన రోజు నేను ఎన్నడూ చూడలేదు. అదే విధంగా ప్రవక్త (స)మరణించినప్పటి రోజుకంటే చెడ్డరోజు నేనుచూడలేదు."

తిర్మిజి' ఉల్లేఖనంలో ఇలా ఉంది, అనస్‌ (ర) కథనం: ప్రవక్త (స) మదీనహ్‌ వచ్చే రోజు వచ్చింది. మదీనహ్‌ అంతా వెలు గుతో నిండిపోయింది. అదేవిధంగా ప్రవక్త (స) మరణం వచ్చే రోజు మదీనహ్‌ అంతా అంధకారం వ్యాపించింది. ప్రవక్త (స)ను ఖననం చేసిన తర్వాత, ఇంకా మేము చేతులైనా కడుక్కోలేదు. మేము ఖననంలో నిమగ్నమై ఉన్నాం. మా హృదయాల్లో మార్పు రాసాగింది.

٥٩٦٣ - [ ٨ ] ( ضعيف وروي صحيحا من وجه آخر (١٦٨١/٣)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: لَمَّا قُبِضَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم اِخْتَلَفُوْا فِيْ دَفْنِهِ. فَقَالَ أَبُوْ بَكْرٍ: سَمِعْتُ مِنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم شَيْئًا. قَالَ: "مَا قَبَضَ اللهُ نَبِيًّا إِلَّا فِي الْمَوْضِعِ الَّذِيْ يُحِبُّ أَنْ يُدْفَنَ فِيْهِ". اِدْفِنُوْهُ فِيْ مَوْضِعِ فِرَاشِهِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

5963. (8) [3/1681-బలహీనం]

'ఆయి'షహ్‌ (ర) కథనం: ప్రవక్త (స) మరణించినపుడు ఆయన ఖనన విషయంలో అనుచరుల్లో అభిప్రాయబేధాలు తలెత్తాయి. అప్పుడు అబూ బకర్‌ (ర) ఈ విషయంలో ప్రవక్త (స) నుండి ఇలా విన్నాను, "అల్లాహ్‌(త) ప్రతి ప్రవక్త యొక్క ప్రాణాన్ని, ఆ ప్రవక్త ఎక్కడ ఖననం చేయబడాలని కోరుకుంటాడో అక్కడే తీస్తాడు. అందువల్ల ప్రవక్త (స)ను ఈ స్థానంలో ఖననం చేయాలి. అంటే ప్రవక్త (స)ను ఆయన పడక ఉన్నచోటే ఖననం చేయాలి," అని అన్నారు. (తిర్మిజి')

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٥٩٦٤ - [ ٩ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٨٢/٣)

عَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ وَهُوَ صَحِيْحٌ: "لَنْ يُقْبَضَ نَبِيٌّ حَتّٰى يُرَى مَقْعَدَهُ مِنَ الْجَنَّةِ ثُمَّ يُخَيَّرَ". قَالَتْ عَائِشَةَ: فَلَمَّا نَزَلَ بِهِ وَرَأْسُهُ عَلَى فَخِذِيْ غُشِيَ عَلَيْهِ ثُمَّ أَفَاقَ فَأَشْخَصَ بَصَرَهُ إِلى السَّقْفِ ثُمَّ قَالَ: "اَللّٰهُمَّ الرَّفِيْقَ الْأَعْلَى". قُلْتُ: إِذَنْ لَا يَخْتَارُنَا. قَالَتْ: وَعَرَفْتُ أَنَّهُ الْحَدِيْثُ الَّذِيْ كَانَ يُحَدِّثُنَا بِهِ وَهُوَ صَحِيْحٌ فِيْ قَوْلِهِ: "إِنَّهُ لَنْ يُقْبَضَ نَبِيٌّ قَطُّ حَتّٰى يُرَى مَقْعَدَهُ مِنَ الْجَنَّةِ ثُمَّ يُخَيَّرَ". قَالَتْ عَائِشَةَ: فَكَانَ آخِرَ كَلِمَةٍ تَكَلَّمَ بِهَا النَّبِيُّ صلى الله عليه وسلم: "اَللّٰهُمَّ الرَّفِيْقَ الْأَعْلَى". مُتَّفَقٌ عَلَيْهِ.

5964. (9) [3/1682-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో ఇలా ప్రవచించేవారు, "ఏ ప్రవక్తకూ స్వర్గంలోని అతని నివాసం చూపెట్టనంత వరకు అతనికి మరణం రాదు." మరణ సమయం దగ్గర పడి నపుడు ప్రవక్త (స) తల నా తొడపై ఉంది. ప్రవక్త (స) స్పృహ కోల్పోయారు. మళ్ళీ స్పృహలోకి వచ్చారు. ప్రవక్త (స)పై కప్పువైపు చూసారు. ఇంకా, " ఓ అల్లాహ్(త) నేను సన్నిహిత మిత్ర స్థానాన్ని కోరుకుంటున్నాను," అని అన్నారు. అప్పుడు నేను, "ఇప్పుడు ప్రవక్త (స) మనమంటే ఇష్టపడరు," అని అన్నాను. అప్పుడు నేను ఇది ఆ విషయమే, అంటే ఏ ప్రవక్తకూ స్వర్గంలోని అతని నివాసం చూపెట్టనంత వరకు అతనికి మరణం సంభవించదు. ఆ తరువాత అతనికి అవకాశం ఇవ్వబడు తుంది,' అని అనుకున్నాను. ప్రవక్త (స) నోట చివరిగా వెలువడిన పదాలు ఇవే, "*అల్లాహుమ్మ అర్రఫీఖల్ అ'అలా'* అంటే పరమ సాన్నిహిత్యం కోరుకుంటున్నాను. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩٦٥ - [ ١٠ ] ( صحيح ) (١٦٨٢/٣)

وعَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ مَرْضِهِ الَّذِيْ مَاتَ فِيْهِ: "يَا عَائِشَةَ مَا أَزَالُ أَجِدُ أَلَمَ الطَّعَامِ الَّذِيْ أَكَلْتُ بِخَيْبَرَ وَهٰذَا أَوَانُ وَجَدْتُ انْقِطَاعَ أَبْهَرِيْ مِنْ ذٰلِكَ السَّمِّ". رواهُ الْبُخَارِيُّ.

5965. (10) [3/1682-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) తన మరణ సమయంలో ఇలా అనేవారు, " 'ఆయి'షహ్! 'ఖైబర్‌లో నేను తిన్న విషపూరితమైన ఆహారం బాధను గ్రహిస్తున్నాను. ఇప్పుడు ఆ వ్యాధిలో ఆ విష ప్రభావం వల్ల నా గుండెలోని ప్రధాన నరం తెగిపోతుందని అనుకుంటున్నాను."(బు'ఖారీ)

٥٩٦٦ - [ ١١ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٨٢/٣)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: لَمَّا حُضِرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَفِيْ الْبَيْتِ رِجَالٌ فِيْهِمْ عُمَرُ بْنُ الْخَطَّابِ. قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "هَلُمُّوْا أَكْتُبْ لَكُمْ كِتَابًا لَنْ تَضِلُّوْا بَعْدَهُ". فَقَالَ عُمَرُ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَدْ غَلَبَ عَلَيْهِ الْوَجَعُ وَعِنْدَكُمُ الْقُرْآنُ حَسْبُكُمْ كِتَابُ اللهِ فَاخْتَلَفَ أَهْلُ الْبَيْتِ وَاخْتَصَمُوْا فَمِنْهُمْ مَنْ يَقُوْلُ: قَرِّبُوْا يَكْتُبُ لَكُمْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. وَمِنْهُمْ يَقُوْلُ مَا قَالَ عُمَرُ. فَلَمَّا أَكْثَرُوْا اللَّغَطَ وَالْاِخْتِلَافَ. قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "قُوْمُوْا عَنِّيْ". قَالَ عُبَيْدُ اللهِ: فَكَانَ ابْنُ عَبَّاسٍ يَقُوْلُ: إِنَّ الرَّزِيْئَةَ كُلَّ الرَّزِيْئَةِ مَا حَالَ بَيْنَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَبَيْنَ أَنْ يَكْتُبَ لَهُمْ ذٰلِكَ الْكِتَابَ لِاِخْتِلَافِهِمْ وَلَغَطِهِمْ

وَفِيْ رِوَايَةِ سُلَيْمَانَ بْنِ أَبِيْ مُسْلِمٍ الْأَحْوَلِ قَالَ ابْنُ عَبَّاسٍ: يَوْمَ الْخَمِيْسِ وَمَا يَوْمَ الْخَمِيْسِ؟ ثُمَّ بَكَى حَتّٰى بَلَّ دَمْعُهُ الْحِصى. قُلْتُ: يَا ابْنَ عَبَّاسٍ وَمَا يَوْمَ الْخَمِيْسِ؟ قَالَ: اِشْتَدَّ بِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَجْعُهُ. فَقَالَ: "اِئْتُوْنِيْ بِكَتَفٍ أَكْتُبْ لَكُمْ كِتَابًا لَا تَضِلُّوْا بَعْدَهُ أَبَدًا". فَتَنَازَعُوْا وَلَا يَنْبَغِيْ عِنْدَ نَبِيٍّ تَنَازُعٌ. فَقَالُوْا: مَا شَأْنُهُ أَهجَرَ؟ اِسْتَفْهِمُوْهُ فَذَهَبُوْا يَرُدُّوْنَ عَلَيْهِ. فَقَالَ: "دَعُوْنِيْ ذَرُوْنِيْ فَالَّذِيْ أَنَا فِيْهِ خَيْرٌ مِمَّا تَدْعُوْنَنِيْ إِلَيْهِ". فَأَمَرَهُمْ بِثَلَاثٍ: فَقَالَ: "أَخْرِجُوا الْمُشْرِكِيْنَ مِنْ جَزِيْرَةِ الْعَرَبِ وَأَجِيْزُوا الْوَفْدَ بِنَحْوِ مَا كُنْتُ أُجِيْزُهُمْ". وَسَكَتَ عَنِ الثَّالِثَةِ أَوْ قَالَهَا فَنَسِيْتُهَا. قَالَ سُفْيَانُ: هٰذَا مِنْ قَوْلِ سُلَيْمَانَ. مُتَّفَقٌ عَلَيْهِ.

5966. (11) [3/1682-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) మరణించినపుడు ఇంట్లో ప్రవక్త (స) వద్ద 'ఉమర్‌తో పాటు అనేక మంది ఉన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'తీసుకు రండి, మీ కోసం వీలునామా రాస్తాను, దానివల్ల మీరెలాంటి మార్గభ్రష్టత్వానికి గురికారు,' అని అన్నారు. అది విన్న 'ఉమర్ (ర) ప్రజలతో, 'ప్రవక్త (స) ఇప్పుడు చాలా అనారోగ్యంగా ఉన్నారు. అయితే మీ వద్ద ఖుర్ఆన్ ఉంది. ఈ అల్లాహ్ గ్రంథం చాలదా?' అని అన్నారు. కాని ఇంట్లో ఉన్నవారిలో అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయి. వారు పరస్పరం చర్చించుకోసాగారు. వారిలో కొందరు, "కలం, సిరా ప్రవక్త (స)కు ఇవ్వండి, ఆయన మీ కోసం వీలునామా వ్రాస్తారు" అని అన్నారు. ఒక వ్యక్తి 'ఉమర్ (ర) చెప్పిందే చెప్పారు.

కోలాహలం అధికంగా ఉండటం వల్ల ప్రవక్త (స), ''నా దగ్గరి నుండి వెళ్ళిపోండి, నేనేమి రాయ దలచుకోలేదు.'' అన్నారు.

'ఉబైదుల్లాహ్ కథనం: ఇబ్నె 'అబ్బాస్ (ర), ''కష్టం అంతా ఎలా వచ్చిందంటే ప్రజల అభిప్రాయభేదాలు, కోలాహలం ప్రవక్త (స)కు వీలునామా వ్రాసే సంకల్పానికి మధ్య ఆవరించాయి.''

ఇంకా సులైమాన్ బిన్ ముస్లిమ్ అ'హ్వల్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, ''ఇబ్నె 'అబ్బాస్ (ర) ఆ గురువారం రోజు, ఆ గురు వారం రోజు ఎంత ఆశ్చర్యకరంగా ఉండేది,'' అని పలికి ఏడ్వసాగారు. ఎంతగా ఏడ్చారంటే, అతని కన్నీళ్ళకు కంకర రాళ్ళు తడిచి పోయాయి. అప్పుడు నేను, 'ఓ ఇబ్నె 'అబ్బాస్! గురువారం అంటే అర్థం ఏమిటి', అని అడిగాను. దానికి ఇబ్నె 'అబ్బాస్ (ర), 'ఆ రోజు ప్రవక్త (స) ఆరోగ్యం మరింత క్షీణించింది. అప్పుడు ప్రవక్త (స) నా వద్దకు ఒక దుమ్ము తీసుకురండి. ఒక వీలునామా వ్రాస్తాను. దానివల్ల మీరు మార్గభ్రష్టత్వానికి గురికారు,' అని అన్నారు. కాని ప్రజలు అది విని పరస్పరం చర్చించుకుంటూ తమ తమ అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వసాగారు. ప్రజలు ప్రవక్త (స) వద్ద చర్చలు, వాదనలు, కోలాహలం చేయకుండా ఉండ వలసింది. కొందరు అనుచరులు, 'మీకేమయింది? అనారోగ్యం వల్ల మాటలు రావటం లేదా,' అని అడిగారు. ప్రవక్త (స) చెప్పింది శ్రద్ధగా వినవలసింది. కొందరు అనుచరులు ప్రవక్త (స) వద్దకు వెళ్ళి చర్చించటం ప్రారంభించారు. అప్పుడు ప్రవక్త (స) చేసేది లేక నన్ను వదలివేయండి. ఈ పరిస్థితే నాకు బాగుంది. ఆ తరువాత ప్రవక్త (స) మూడు విషయాల గురించి ఆదేశించారు: 1. అవిశ్వాసులను అరబ్ ప్రాంతం నుండి తీసివేయండి. 2. ఇతర దేశాల నుండి రాయబారులు వస్తే నేను చేసినట్లు వారిని గౌరవించండి. 3వ విషయం చెప్పలేదు లేదా నేను మరచిపోయి ఉంటాను. అయితే ఇది సులైమాన్ పలుకు,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٩٦٧ - [ ١٢ ] ( صحيح ) (١٦٨٣/٣)

وعَنْ أَنَسٍ قَالَ: قَالَ أَبُوْ بَكْرٍ لِعُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا بَعْدَ وَفَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم: اِنْطَلِقْ بِنَا إِلى أُمِّ أَيْمَنَ نَزُوْرُهَا كَمَا كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَزُوْرُهَا. فَلَمَّا انْتَهَيْنَا إِلَيْهَا بَكَتْ. فَقَالَا لَهَا: مَا يُبْكِيْكِ؟ أَمَا تَعْلَمِيْنَ أَنْ مَا عِنْدَ اللهِ خَيْرٌ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم؟ فَقَالَتْ: إِنِّيْ لَا أَبْكِيْ أَنِّيْ لَا أَعْلَمُ أَنْ مَا عِنْدَ اللهِ تَعَالى خَيْرٌ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَلَكِنْ أَبْكِيْ أَنَّ الْوَحْيَ قَدِ انْقَطَعَ مِنَ السَّمَاءِ فَهَيَّجَتْهُمَا عَلَى الْبُكَاءِ فَجَعَلَا يَبْكِيَانِ مَعَهَا. رَوَاهُ مُسْلِمٌ.

5967. (12) [3/1683-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) మరణానంతరం అబూ బకర్ (ర) 'ఉమర్ (ర)తో, ''రండి మనం ఉమ్మె అయ్‌మన్ వద్దకు వెళదాం, ప్రవక్త (స) కూడా ఆమె దగ్గరకు వెళ్ళేవారు కదా,'' అని అన్నారు. అనంతరం మేము ఉమ్మె అయ్‌మన్ వద్దకు చేరుకున్నాము. ఆమె మమ్మల్ని చూసి ఏడ్వసాగారు. అబూ బకర్ మరియు 'ఉమర్, ''ఎందుకు ఏడుస్తున్నారు, ప్రవక్త (స) కోసం అల్లాహ్ (త) వద్ద అంతా మంచే ఉందనే సంగతి మీకు తెలియదా?'' అని అన్నారు. దానికి ఉమ్మె అయ్‌మన్, 'నే నందుకు ఏడ్వటం లేదు. అల్లాహ్(త) వద్ద ప్రవక్త (స)కు ఉన్న గొప్ప స్థానం గురించి నాకు తెలుసు. నేనెందుకు ఏడుస్తానున్నానంటే ఆకాశం నుండి దైవవాణి అవతరించటం ఆగిపోయింది,' అని చెప్పారు. అది విన్న అబూ బకర్, ఉమర్‌లు ఏడ్వకుండా ఉండలేక పోయారు. వారు కూడా ఆమెతో పాటు ఏడ్వ సాగారు.[38] (ముస్లిమ్)

٥٩٦٨ - [ ١٣ ] ( لم تتم دراسته ) (١٦٨٣/٣)

وعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: خَرَجَ عَلَيْنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ مَرَضِهِ الَّذِيْ مَاتَ فِيْهِ وَنَحْنُ فِي الْمَسْجِدِ عَاصِبًا رَأْسَهُ بِخِرْقَةٍ حَتّى أَهْوَى نَحْوَ الْمِنْبَرِ فَاسْتَوَى عَلَيْهِ

---

38) వివరణ-5967: ఉమ్మె అయ్‌మన్ ఉసామా బిన్ 'జైద్ కు తల్లిగారు. ఇంకా ప్రవక్త (స) విడుదల చేసిన బానిసరాలు. ప్రవక్త (స)కు ఈమె తండ్రి ఆస్తిగా లభించింది. ప్రవక్త (స) ఈమెను విడుదల చేసివేసారు. ఇంకా 'జైద్ బిన్ 'హారిస'హ్‌కు ఇచ్చి వివాహం చేసారు, 'జైద్ కూడా ముందు బానిసగా ఉండే వారు. అంటే 'ఖదీజహ్ (ర) వద్ద బానిసగా ఉండేవారు. ఆమె 'జైద్‌ను ప్రవక్త (స)కు కానుకగా ఇచ్చారు. ప్రవక్త (స) అతన్ని విడుదల చేసివేసారు. అబూ బకర్ (ర) తన పరిపాలనా కాలంలో ప్రవక్త (స) పద్ధతిని అనుసరించారు. ప్రవక్త (స) గౌరవించేవారిని, ఆదరించేవారిని అబూ బకర్ (ర) కూడా తన పరిపాలనా కాలంలో వారి పట్ల ప్రత్యేకంగా కనిపెట్టుకొని ఉండేవారు. వారి వద్దకు వెళుతుండేవారు.

وَاتَّبَعْنَاهُ. قَالَ: "وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ إِنِّيْ لَأَنْظُرُ إِلى الْحَوْضِ مِنْ مَقَامِيْ هٰذَا". ثُمَّ قَالَ: "إِنَّ عَبْدًا عُرِضَتْ عَلَيْهِ الدُّنْيَا وَزِيْنَتُهَا فَاخْتَارَ الْآخِرَةَ". قَالَ: فَلَمْ يَفْطَنْ لَهَا أَحَدٌ غَيْرَ أَبِيْ بَكْرٍ فَذَرَفَتْ عَيْنَاهُ فَبَكَى. ثُمَّ قَالَ: بَلْ نَفْدِيْكَ بِآبَائِنَا وَأُمَّهَاتِنَا وَأَنْفُسِنَا وَأَمْوَالِنَا يَا رَسُوْلَ اللهِ. قَالَ: ثُمَّ هَبَطَ فَمَا قَامَ عَلَيْهِ حَتَّى السَّاعَةِ. رَوَاهُ الدَّارِمِيُّ.

5968. (13) [3/1683-అపరిశోధితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) తన చివరి రోజుల్లో ఒక రోజు తన గదిలో నుండి మస్జిద్ లోనికి వచ్చారు. మేము మస్జిద్‌లో ఉన్నాం. అప్పుడు ప్రవక్త (స) తన తలను వస్త్రంతో కట్టి ఉంచారు. ప్రవక్త (స) మెంబరు వైపు వంగి కూర్చున్నారు. ప్రవక్త (స)తో పాటు మేము కూడా కూర్చున్నాము. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు, "ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆయన (త) సాక్షి! నేను ఇక్కడి నుండి హౌ'దె కౌస'ర్ ను చూస్తున్నాను. ఒక దైవదాసు డున్నాడు, అతని ముందు ప్రాపంచిక సుఖాలు ఉంచడం జరిగింది. కాని అతడు పరలోకానికి ప్రాధాన్యత ఇచ్చాడు,' అని అన్నారు. ఈ మాటలకు అర్థం అబూ బకర్ తప్ప ఇతరులెవ్వరూ గ్రహించలేదు. అనంతరం అబూ బకర్ కళ్ళంట చుక్కలు రాలసాగాయి, ఏడ్వసాగారు, ఇంక ఇలా అన్నారు, "ఓ ప్రవక్తా (స)! మేము మీ కోసం మమ్మల్ని, మా తల్లిదండ్రులు త్యాగం చేస్తున్నాము," అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) మెంబరుపై నుండి దిగారు. మరణం వరకు మరి మెంబరుపై ఎక్కలేదు. (దార్మీ)

٥٩٦٩ - [ ١٤ ] ( حسن ) (١٦٨٤/٣)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: لَمَّا نَزَلَتْ [إِذَا جَاءَ نَصْرُ اللهِ وَالْفَتْحُ ؛ ١١٠] دَعَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. فَاطِمَةَ قَالَ: "نُعِيَتْ إِلَيَّ نَفْسِيْ" فَبَكَتْ. قَالَ: "لَا تَبْكِيْ فَإِنَّكِ أَوَّلُ أَهْلِيْ لَاحِقٌ بِيْ". فَضَحِكَتْ فَرَآهَا بَعْضُ أَزْوَاجِ النَّبِيِّ صلى الله عليه وسلم فَقُلْنَ: يَا فَاطِمَةَ رَأَيْنَاكِ بَكَيْتِ ثُمَّ ضَحِكْتِ. قَالَتْ: إِنَّهُ أَخْبَرَنِيْ أَنَّهُ قَدْ نُعِيَتْ إِلَيْهِ نَفْسُهُ فَبَكَيْتُ. فَقَالَ لِيْ: لَا تَبْكِيْ فَإِنَّكِ أَوَّلُ أَهْلِيْ لَاحِقٌ بِيْ فَضَحِكْتُ. وَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا جَاءَ نَصْرُ اللهِ وَالْفَتْحُ وَجَاءَ أَهْلُ الْيَمَنِ هُمْ أَرَقُّ أَفْئِدَةً وَالْإِيْمَانُ يَمَانٍ وَالْحِكْمَةُ يَمَانِيَةٌ". رَوَاهُ الدَّارِمِيُّ.

5969. (14) [3/1684-ప్రామాణికం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: సూరహ్ "ఇజా' జాఅ న'స్రుల్లాహి వల్ ఫత్'హ్" (అన్-నస్ర్, **110**) అవతరించి నపుడు ప్రవక్త (స) ఫాతిమహ్ (ర)ను పిలిపించి, 'నాకు నా మరణాన్ని గురించి తెలియజేయబడింది,' అని అన్నారు. అది విన్న వెంటనే ఫాతిమహ్ (ర) ఏడ్వ సాగింది. అప్పుడు ప్రవక్త(స) 'ఓ నా కూతురా! ఏడ్వకు నా ఇంటివారిలో అందరి కంటే ముందు నువ్వే నన్ను కలుస్తావు,' అని అన్నారు. అది విన్న ఫాతిమ నవ్వ సాగారు. ఆ సమయంలో ప్రవక్త (స) భార్యలు కొందరు ఫాతిమహ్‌ను ముందు ఏడుస్తూ, తరువాత నవ్వుతూ ఉండటం చూచారు. అప్పుడు వారు, 'ఫాతిమహ్ నువ్వు ముందు ఏడ్చావు, ఆ తర్వాత నవ్వావు అసలు సంగతేంటి?' అని అడిగారు. దానికి ఫాతిమహ్ (ర), "ప్రవక్త (స) ముందు నాకు తమ మరణాన్ని గురించి తెలియపరచారు, అదివిని నేనుఏడ్వ సాగాను. ఆ వెంటనే ప్రవక్త (స) 'ఏడ్వకు, నా ఇంటివారిలో అందరికంటే నువ్వే ముందు నన్ను కలుస్తావు' అని అన్నారు. అప్పుడు నేను నవ్వసాగాను."

ఇంకా ప్రవక్త (స) "అల్లాహ్(త) సహాయం మరియు మక్కహ్ విజయం లభించింది. యమన్ ప్రజలు ఇస్లామ్ స్వీకరించారు, యమన్ ప్రజలు సున్నిత మనస్కులు, యమన్ ప్రజల్లో విశ్వాసం ఉంది, వివేకం కూడా ఉంది," అని అన్నారు. (దార్మీ)

٥٩٧٠ - [ ١٥ ] ( صحيح ) (١٦٨٤/٣)

وَعَنْ عَائِشَةَ أَنَّهَا قَالَتْ: وَارَأْسَاهُ قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ذَاكَ لَوْ كَانَ وَأَنَا حَيٌّ فَأَسْتَغْفِرُ لَكِ وَأَدْعُوْ لَكِ" فَقَالَتْ عَائِشَةَ: وَاثُكْلَيَاهُ وَاللهِ إِنِّيْ لَأَظُنُّكَ تُحِبُّ مَوْتِيْ فَلَوْ كَانَ ذٰلِكَ لَظَلِلْتَ آخِرَ يَوْمِكَ مُعْرِسًا بِبَعْضِ أَزْوَاجِكَ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "بَلْ أَنَا وَا رَأْسَاهُ لَقَدْ هَمَمْتُ أَوْ أَرَدْتُ أَنْ أُرْسِلَ إِلى أَبِيْ بَكْرٍ وَابْنِهِ وَأَعْهَدَ أَنْ يَقُوْلَ الْقَائِلُوْنَ أَوْ يَتَمَنَّى الْمُتَمَنُّوْنَ ثُمَّ قُلْتُ: يَأْبَى اللهُ وَيَدْفَعُ الْمُؤْمِنُوْنَ أَوْ يَدْفَعُ اللهُ وَيَأْبَى الْمُؤْمِنُوْنَ". رَوَاهُ الْبُخَارِيُّ.

5970. (15) [3/1684-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: తల నొప్పి అధికంగా ఉండటం వల్ల, "ఓహ్ నా తలనొప్పి" అని అన్నాను. అది విని ప్రవక్త (స), "ఒకవేళ నీవు మరణించి, నేను బ్రతికి ఉంటే నీ క్షమాపణ కోసం, అంతస్తుల పెరుగుదల కోసం దు'ఆ చేస్తాను" అని అన్నారు. అది విని నేను, 'ఓ నా మరణం! అల్లాహ్ సాక్షి! మీరు నా మరణాన్ని కోరుకుంటున్నారని నేను అనుకుంటున్నాను, ఒకవేళ నేను మరణిస్తే, మీరు ఆ రోజే రాత్రి మరో భార్యతో సంభో

గం చేస్తారు,' అని అన్నాను. అది విన్న ప్రవక్త (స), "ఓ నా తలనొప్పి! అసలు నా ఉద్దేశ్యం నేను మీ తండ్రి అబూ బకర్‌ను 'అబ్దుర్ర'హ్మాన్‌ను పిలిచి వీలునామా వ్రాయించాలని అనుకున్నాను. ఎందు కంటే ఎవరూ అనకుండా, కోరకుండా ఉండాలని' అన్నారు. ఆ తరువాత నేను నా మనసులో అల్లాహ్‌(త) మరియు ప్రజలు దీనికి సమ్మతించరు. లేదా ప్రవక్త (స) "అల్లాహ్ (త) ఎదుర్కొంటాడు మరియు విశ్వాసులు కూడా తిరస్కరిస్తారు," అని అంటారు. (బు'ఖారీ)

٥٩٧١ - [ ١٦ ] ( حسن ) (١٦٨٤/٣)

وعَنْهَا: قَالَتْ: رَجَعَ إِلَيَّ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ذَاتَ يَومٍ مِنْ جِنَازَةٍ مِنَ الْبَقِيْعِ فَوَجَدَنِيْ وَأَنَا أَجِدُ صُدَاعًا وَأَنَا أَقُوْلُ: وَارَأْسَاهُ قَالَ: "بَلْ أَنَا يَا عَائِشَةَ وَارَأْسَاهُ" قَالَ: "وَمَا ضَرَّكِ لَوْ مِتِّ قَبْلِيْ فَغَسَلْتُكِ وَكَفَّنْتُكِ وَصَلَّيْتُ عَلَيْكَ وَدَفَنْتُكِ؟" قُلْتُ: لَكَأَنِّيْ بِكَ وَاللهِ لَوْ فَعَلْتَ ذَلِكَ لَرَجَعْتَ إِلى بَيْتِيْ فَعَرَّسْتَ فِيْهِ بِبَعْضِ نِسَائِكَ فَتَبَسَّمَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ثُمَّ بُدِيءَ فِيْ وَجَعِهِ الَّذِيْ مَاتَ فِيْهِ. رَوَاهُ الدَّارِمِيُّ .

5971. (16) [3/1684-ప్రామాణికం]

'ఆయి'షహ్ (ర) కథనం: ఒకరోజు ప్రవక్త (స) బఖీ స్మశానంలో ఒక జనా'జహ్ ఖనన సంస్కారాలు పూర్తి చేసి నా వద్దకు వచ్చారు. అప్పుడు నాకు తలనొప్పిగా ఉండేది. అప్పుడు నేను, 'ఓహ్! నా తలనొప్పి,' అని పలుకుతూ ఉన్నాను. ప్రవక్త (స) అది విని, 'నీకు తలనొప్పిగా ఉంది, ఇందులో వచ్చిన నష్టం ఏమిటి? ఒకవేళ నీవు నాకన్నా ముందు చనిపోతే, నేను నీకు స్నానం చేయిస్తాను, శవ వస్త్రాలు కడతాను, నేను నీ నమా'జె జనా'జహ్ చదువుతాను. ఇంకా నీ ఖనన సంస్కారాలు పూర్తిచేస్తాను,' అని అన్నారు. అది విన్న నేను ,'అల్లాహ్ సాక్షి! మీ గురించి నాకు ముందే తెలుసు, ఒకవేళ ఇలా జరిగితే తమరు తిరిగి నా ఇంటికి వచ్చిన తర్వాత మీ భార్యల్లోని ఒకరితో సంభోగం చేస్తారు,' అని అన్నాను. అది విని ప్రవక్త (స) చిరునవ్వు నవ్వారు. ఆ తరువాత ప్రవక్త (స) అంతిమ అనారోగ్య దశ ప్రారంభ మయింది. అందులోనే ప్రవక్త (స) మరణించారు. (దార్మీ)

٥٩٧٢ - [ ١٧ ] ( واه ) (١٦٨٥/٣)

وعَنْ جَعْفَرِ بْنِ مُحَمَّدٍ عَنْ أَبِيْهِ أَنَّ رَجُلًا مِنْ قُرَيْشٍ دَخَلَ عَلَى أَبِيْهِ عَلِيِّ بْنِ الْحُسَيْنِ. فَقَالَ أَلَا أُحَدِّثُكَ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم؟ قَالَ: بَلَى حَدِّثْنَا عَنْ أَبِي الْقَاسِمِ صلى الله عليه وسلم. قَالَ: لَمَّا مَرِضَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَتَاهُ جِبْرَئِيْلُ فَقَالَ: "يَا مُحَمَّدُ إِنَّ اللهَ أَرْسَلَنِيْ إِلَيْكَ تَكْرِيْمًا لَكَ وَتَشْرِيْفًا لَكَ خَاصَّةً لَكَ يَسْأَلُكَ عَمَّا هُوَ أَعْلَمُ بِهِ مِنْكَ يَقُوْلُ: كَيْفَ تَجِدُكَ؟ قَالَ: أَجِدُنِيْ يَا جِبْرَئِيْلُ مَغْمُوْمًا وَأَجِدُنِيْ يَا جِبْرَئِيْلُ مَكْرُوْبًا". ثُمَّ جَاءَهُ الْيَوْمَ الثَّانِيْ فَقَالَ لَهُ ذَلِكَ فَرَدَّ عَلَيْهِ النَّبِيُّ صلى الله عليه وسلم كَمَا رَدَّ أَوَّلَ يَوْمٍ ثُمَّ جَاءَهُ الْيَوْمَ الثَّالِثَ. فَقَالَ لَهُ كَمَا قَالَ أَوَّلَ يَوْمٍ وَرَدَّ عَلَيْهِ كَمَا رَدَّ عَلَيْهِ وَجَاءَ مَعَهُ مَلَكٌ يُقَالُ لَهُ: إِسْمَاعِيْلُ عَلَى مِائَةِ أَلْفِ مَلَكٍ كُلُّ مَلَكٍ عَلَى مِائَةِ أَلْفِ مَلَكٍ فَاسْتَأْذَنَ عَلَيْهِ فَسَأَلَهُ عَنْهُ. ثُمَّ قَالَ جِبْرَئِيْلُ: هَذَا مَلَكُ الْمَوْتِ يَسْتَأْذِنُ عَلَيْكَ. مَا اسْتَأْذَنَ عَلَى آدَمِيٍّ قَبْلَكَ وَلَا يَسْتَأْذِنُ عَلَى آدَمِيٍّ بَعْدَكَ. فَقَالَ: اِئْذَنْ لَهُ فَأَذِنَ لَهُ فَسَلَّمَ عَلَيْهِ ثُمَّ قَالَ: يَا مُحَمَّدُ إِنَّ اللهَ أَرْسَلَنِيْ إِلَيْكَ فَإِنْ أَمَرْتَنِيْ أَنْ أَقْبِضَ رُوْحَكَ قَبَضْتُ وَإِنْ أَمَرْتَنِيْ أَنْ أَتْرُكَهُ تَرَكْتُهُ فَقَالَ: وَتَفْعَلُ يَا مَلَكَ الْمَوْتِ؟ قَالَ: نَعَمْ بِذَلِكَ أُمِرْتُ وَأُمِرْتُ أَنْ أُطِيْعَكَ. قَالَ: فَنَظَرَ النَّبِيُّ صلى الله عليه وسلم إِلى جِبْرَئِيْلَ عَلَيْهِ السَّلَامُ فَقَالَ جِبْرَئِيْلُ: يَا مُحَمَّدَ إِنَّ اللهَ قَدِ اشْتَاقَ إِلى لِقَائِكَ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم لِمَلَكِ الْمَوْتِ: "اِمْضِ لِمَا أُمِرْتَ بِهِ". فَقَبَضَ رُوْحَهُ. فَلَمَّا تُوُفِّيَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَجَاءَتِ التَّعْزِيَةُ سَمِعُوْا صَوْتًا مِنْ نَاحِيَةِ الْبَيْتِ: السَّلَامُ عَلَيْكُمْ أَهْلَ الْبَيْتِ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ إِنَّ فِي اللهِ عَزَاءً مِنْ كُلِّ مُصِيْبَةٍ وَخَلَفًا مِنْ كُلِّ هَالِكٍ وَدَرَكًا مِنْ كُلِّ فَائِتٍ فَبِاللهِ فَاتَّقُوْا وَإِيَّاهُ فَارْجُوْا فَإِنَّمَا الْمُصَابُ مَنْ حُرِمَ الثَّوَابَ. فَقَالَ عَلِيٌّ: أَتَدْرُوْنَ مَنْ هَذَا؟ هُوَ الْخَضِرُ عَلَيْهِ السَّلَامُ. رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ "دَلَائِلِ النُّبُوَّةِ".

5972. (17) [3/1685-?]

జ'అఫర్ బిన్ ము'హమ్మద్ తన తండ్రి ద్వారా కథనం: ఖురైషుల్లోని ఒక వ్యక్తి అతని తండ్రి 'అలీ బిన్ 'హుసైన్ వద్దకు వెళ్ళాడు. 'అలీ బిన్ 'హుసైన్ ఆ వ్యక్తితో 'నేను నీకు ప్రవక్త (స) 'హదీసు' గురించి తెలుపనా?' అని అన్నారు. దానికి ఆ వ్యక్తి, 'అవును, చెప్పండి,' అని అన్నాడు. అప్పుడు 'అలీ బిన్ 'హుసైన్ ఇలా అన్నారు, "ప్రవక్త (స) అనారోగ్యానికి గురైనపుడు జిబ్రీల్ (అ) ప్రవక్త (స)ను పరామర్శించటానికి వచ్చారు. ఇంకా ఇలా అన్నారు, "ఓ ము'హమ్మద్! అల్లాహ్(త) మీ గౌరవార్థం నన్ను మీ దగ్గరికి పంపాడు. ఇది కేవలం మీ ఒక్కరికే ప్రత్యేకం. అల్లాహ్(త) మీరెలా ఉన్నారని, ఆయనకు మీ కంటే ఎక్కువ తెలిసి ఉన్నా అడుగుతున్నాడు. దానికి ప్రవక్త (స), 'ఓ జిబ్రీల్ చాలా విచారంగా ఉన్నాను. ఇంకా నేను బాధలో ఉన్నట్టు భావిస్తున్నాను,' అని సమా ధానం ఇచ్చారు. ఆ

తరువాత మరుసటి రోజు కూడా జిబ్రీల్ (అ) వచ్చారు. మళ్ళీ అలాగే ప్రశ్నించారు. ప్రవక్త (స) కూడా అలాగే సమాధానం ఇచ్చారు. ఆ తరువాత మూడవ రోజు కూడా జిబ్రయీల్ (అ) వచ్చారు. మొదటి విధంగానే ప్రశ్నించారు. ప్రవక్త(స) కూడా అలాగే సమాధానం ఇచ్చారు. చివరి రోజు జిబ్రీల్ వెంట ఒక దైవదూత వచ్చాడు, అతని పేరు ఇస్మా'యీల్, అతడు లక్షమంది దైవదూతలకు నాయకుడు. ఇంకా వారిలో ప్రతి ఒక్కరూ లక్షమంది దైవదూతలకు నాయకులు. ఆ దైవదూత ప్రవక్త (స) వద్దకు రావటానికి అనుమతి కోరాడు. ప్రవక్త (స) అతని గురించి జిబ్రీల్ (అ)ను అడిగారు. జిబ్రీల్ (అ) కొంతసేపు ఆగి ఇతడు మరణ దైవదూత మీ వద్దకు రావటానికి అనుమతి కోరుతున్నాడు. అయితే ఇంతకు ముందు ఏ మానవుణ్ణి అనుమతి కోరలేదు. మీ తర్వాత కూడా ఎవరినీ అనుమతి కోరడు.

ప్రవక్త (స) జిబ్రీల్‌తో, 'అతనికి అనుమతివ్వు,' అని అన్నారు. అనంతరం అతనికి అనుమతి ఇవ్వబడింది. మరణ దూత ప్రవక్త (స)కు సలామ్ చేసాడు. ప్రవక్త (స) సమా ధానం ఇచ్చారు. ఆ తర్వాత మరణ దూత, 'ఓ ము'హమ్మద్! అల్లాహ్(త) నాకు మీ దగ్గరకు పంపాడు, మీరు అనుమతిస్తే నేను మీ ఆత్మను తీసు కుంటాను. ఒకవేళ మీరు అనుమతి ఇవ్వకపోతే, నేను మీ ఆత్మను తీసుకోలేను,' అని అన్నాడు. దానికి ప్రవక్త (స), 'ఓ మలకుల్ మౌత్! నువ్వు అలాగే చేస్తావా?' అనిఅడిగారు. దానికి మరణదూత, 'నిస్సందే హంగా నాకు అలాగే ఆదేశించడం జరిగింది. ఇంకా మీ ఆదేశాన్ని పాలించమని నేని ఆజ్ఞాపించ బడ్డాను.'

ఈ 'హదీసు' ఉల్లేఖనకర్త 'అలీ బిన్ అల్ 'హుసైన్ కథనం: ప్రవక్త (స) జిబ్రీల్ వైపు చూసారు. అప్పుడు జిబ్రీల్ (అ), 'ఓ ము'హమ్మద్! వాస్తవం ఏమిటంటే, అల్లాహ్(త) మిమ్మల్ని కలవాలని ఎదురు చూస్తున్నాడు,' అని అన్నారు. అది విన్న ప్రవక్త (స) మరణ దూతతో, 'నిన్ను ఆదేశించబడినదాన్ని అమలు చేయి,' అని అన్నారు. అనంతరం మరణదూత ప్రవక్త (స) ఆత్మను వశపరచుకున్నాడు. ప్రవక్త (స) మరణించిన తర్వాత ఓదార్పుకు వచ్చిన వారు ఇంటిలోని ఒక మూల నుండి ''ఓ ప్రవక్త (స) కుటుంబం వారలారా! మీపై శాంతి కురియుగాక! ఇంకా అల్లాహ్(త) దయా, ఆయన శుభాలు కురియుగాక!'' అనే శబ్దం రావటం విన్నారు.

వాస్తవం ఏమిటంటే దైవగ్రంథంలో లేదా, దైవధర్మంలో ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంది. అల్లాహ్ (త) ప్రతి పోగొట్టుకునే దానికి ప్రతిఫలం ప్రసాదిస్తాడు. వాస్తవం ఇదైనప్పుడు అల్లాహ్(త) సహాయం ద్వారా దైవభక్తి, దైవభీతులు అవలంబించండి. ఆయనపైనే ఆశలు పెట్టు కోండి. ప్రతిఫలం దక్కని వాడే అసలు కష్టాల్లో ఉన్నవాడు. 'అలీ బిన్ అల్ 'హుసైన్ ఓదార్పు వచనాలు పలికిందెవరో మీకు తెలుసా? అని అన్నారు. ఆ తర్వాత తానే ఖి'దర్ (అ) అని సమాధానం ఇచ్చారు.[39] (బైహఖీ / దలాయిలు న్నుబువ్వహ్)

=====

## ١٠- ميراث النَّبي

## 10. ప్రవక్త (స) ఆస్తి

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٥٩٧٣ - [ ١ ] ( صحيح ) (١٦٨٦/٣)

عَنْ عَائِشَةَ قَالَتْ:مَا تَرَكَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم دِيْنَارًا وَلَا دِرْهِمًا وَلَا شَاةً وَلَا بَعِيْرًا وَلَا أَوْصَى بِشَيْءٍ. روَاهُ مُسْلِمٌ .

5973. (1) [3/1686-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) మరణించి నపుడు దీనార్లు గానీ, దిర్‌హమ్‌లు గానీ, పశువులు గానీ వదలి వెళ్ళ లేదు, ఇంకా వీలునామా కూడా ఆదేశించి వెళ్ళలేదు. (ముస్లిమ్)

٥٩٧٤ - [ ٢ ] ( صحيح ) (١٦٨٦/٣)

عَنْ عَمْرِو بْنِ الْحَارِثِ أَخِيْ جُوَيْرِيَةَ قَالَ: مَا تَرَكَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عِنْدَ مَوْتِهِ دِيْنَارًا وَلَا دِرْهَمًا وَلَا عَبْدًا وَلَا أَمَةً وَلَا شَيْئًا إِلَّا بَغْلَتَهُ الْبَيْضَاءَ وَسَلَاحَهُ وَأَرْضًا جَعَلَهَا صَدَقَةً. روَاهُ الْبُخَارِيُّ .

5974. (2) [3/1686-దృఢం]

జువైరియ (ర) సోదరుడు 'అమ్ర్ బిన్ 'హారిస్' (ర) కథ నం: ప్రవక్త (స) మరణించేటప్పుడు దీనార్ గాని, దిర్ హమ్ గాని, బానిసను గాని, బానిసరాలినిగాని, ఏదైనా

---

39) వివరణ-5972: ఇది చాలా బలహీనమైన 'హదీసు'. (తన్‌ఖీహుర్రువాత్ 199/4)